# గ్యాస్ ధరలతో పెంపుతో సామాన్యులపై పెనుబారం..

- మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి







**ధర్మవరం,మార్చి11.అక్షర టైమ్స్:** గ్యాస్ ధరలతో పెంపుతో సామాన్యులపై పెరుగు తగదని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వారు గ్యాస్ ధరల పెంపునకు నిరసనగా సిలిండర్లను మోస్తూ వినూత్నంగా నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పెంచిన గ్యాస్ ధరలను ప్రభుత్వమే భరించాలని, గతంలో వైయస్సార్ మహిళపై భారం పడకుండా ఆదుకోవడం జరిగిందన్నారు. అధికారంలోకి వస్తే పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గిస్తామని నారా లోకేష్ హామీలు ఏమయ్యాయి అని వారు ప్రశ్నించారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్న ఎందుకు ధరలు తగ్గించలేకపోతున్నారని వారు మరోసారి ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం గృహ వినియోగదారులపై 14.2 కేజీల సిలిండర్ల పై 60 రూపాయలు పెరగడం జరిగిందన్నారు. అలాగే కమర్షియల్ సిలిండర్ పై 115 రూపాయలు పెంచడం దారుణం అన్నారు. ప్రస్తుతం యుద్ధం పరిస్థితుల్లో నేపథ్యంగా గ్యాస్ కొరత తీవ్రంగా ఉందని ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని వారు గుర్తు చేశారు. గృహ వినియోగదారులు మళ్లీ సిలిండర్ బుక్ చేయాలంటే 21 రోజులు వరకు బుకింగ్ లేకపోవడం దారుణం అని తెలిపారు. ప్రజల కష్టాలు చంద్రబాబుకు నిజంగా తెలిస్తే పెంచిన గ్యాస్ ధరలను ప్రజలపై వేయకుండా ప్రభుత్వమే భరించే విధంగా చర్యలు చేపట్టాలని వారు తెలిపారు. రానున్న రోజుల్లో చంద్రబాబు ప్రభుత్వం ప్రజా క్షేత్రములో తగిన మూల్యం చెల్లించుకొక తప్పదు అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు కోటిరెడ్డి బాల్రెడ్డి, నీలూరి ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్, మున్సిపల్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెందమూరి నారాయణరెడ్డి, కత్తి పెద్దన్న ,కౌన్సిలర్లు బోయ రమాదేవి, కత్తే ఆదిలక్ష్మి, సబేహా, పద్మజా, సునీత తదితరులు పాల్గొన్నారు.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురము జిల్లా / శ్రీ సత్యసాయి జిల్లా

# మా ఆవేదన వినండి కలెక్టర్ సారూ

- అధికారులు మా గోడు పట్టించుకోలేదు
- నష్టపరిహారం చెల్లింపు విషయంలో మీరే చొరవ తీసుకోవాలి
- తలారి చెరువు బాధిత రైతులు















తాడిపత్రి,మార్చి11.అక్షర టైమ్స్:-(జిల్లా బ్యూరో పల్లె.వీరశేఖర్ రెడ్డి) తమకు జరిగిన అన్యాయానికి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తాడిపత్రి మండలంలోని తలారి చెరువు గ్రామానికి చెందిన పలువురు రైతులు గత ఏడాది నవంబర్ నెలలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీ ఇచ్చుకున్న ఇప్పటికి న్యాయం జరగలేదని ఆ రైతులు స్థానిక అధికారుల తీరుపై మండిపడుతున్నారు. రైతుల అర్జీకి స్పందించిన జాయింట్ కలెక్టర్ గతంలో గ్రామానికి వచ్చి రైతుల పొలాలను పరిశీలించారు. అనంతరం స్థానిక అధికారులకు న్యాయంగా రైతులకు నష్టపరిహారం చెల్లించాల్సిన అవసరం ఉందన్న నిర్ణయంతో స్థానిక అధికారులకు రైతులకు న్యాయం చేయాల్సిందిగా గతంలో జాయింట్ కలెక్టర్ ఆదేశించడమే కాకుండా జిల్లా కలెక్టర్ దృష్టికి తమ సమస్యలను తెలియజేసినట్లు సమాచారం. అయితే అప్పటినుండి ఇప్పటివరకు బాధిత రైతులకు మాత్రం ఏ ఒక్క రూపాయి కూడా నష్టపరిహారంగా అందిన పాపాన పోలేదు. వివరాల్లోకి వెళితే. తలారి చెరువు గ్రామ సమీపంలో ఓ కంపెనీ గాలి మరలను ఏర్పాటు చేస్తోంది. గత ఏడాది దాదాపు 120 ఎకరాలు విస్తీర్ణంలో గ్రామానికి చెందిన రైతులు పప్పు సెనగ పంటను సాగు చేశారు. మొక్కలు ఎదుగుతున్న దశలో పూత సైతం విరివిగా వచ్చింది. ఈ ఏడాది మంచి దిగుబడి వచ్చి లాభాలను ఆర్జించవచ్చున్న రైతుల ఆశలపై గాలి మరల దెబ్బ సోకి లాభాలు కాదు కదా పెట్టుబడి కూడా రాని పరిస్థితుల్లో రైతులకుదేలై లబోదిబోమన్నారు.

## పంటపై దుమ్ము ధూళి చేరి పూత రాలిపోయింది

గాలి మరల ఏర్పాటు ప్రాంతానికి ప్రతి రోజు వందకు పైగా గ్రావెల్ లోడులు టిప్పర్ల ద్వారా వెళుతుండేవి. దీంతో టిప్పర్ల రాకపోకల సమయంలో దుమ్ము విపరీతంగా గాలిలో ఎగసి పప్పు పూత పై ఆ ధూళి చేరడంతో పూతంత రాలిపోయింది. దీంతో రైతులు భయపడిపోయి సమస్యను గత ఏడాది నవంబర్లో కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ గ్రామానికి వచ్చి రైతులతో మాట్లాడి రైతుల పరిస్థితితో పాటు పొలాలను పరిశీలించి వారికి న్యాయం చేయాల్సిందిగా స్థానిక అధికారులకు ఆదేశించారు.

## కలెక్టర్ ఆదేశించినా జరగని న్యాయం

జిల్లా కలెక్టర్ ఆదేశించినప్పటికీ నెలలు గడుస్తున్నా బాధిత రైతులకు న్యాయం చేయకుండా స్థానిక అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ తమకు అన్యాయం చేస్తున్నారని బాధిత రైతులు మండిపడ్డారు.

## మూడింట ఒక వంతు దిగుబడి మాత్రమే వచ్చింది

పప్పు సెనగ పంట కోతకు వచ్చే సమయానికి కేవలం మూడింట ఒక వంతు మాత్రమే దిగుబడి రావడంతో పెట్టుబడి సైతం రాని పరిస్థితుల్లో నష్టాలను చవిచూడాల్సి వచ్చిందని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూత దశలో ఉన్నప్పుడే గ్రావెల్ను తరలించే టిప్పర్లను అటుగా తిరగకుండా చర్యలు తీసుకోవాలని కోరినప్పటికీ స్థానిక పోలీసు యంత్రాంగం నిర్లక్ష్యం వహించడమే కాకుండా, తాము ఆ వాహనాలను అడ్డుకున్న సమయంలో మా పైనే కేసులు వేసి జైల్లో పెడతామని బెదిరించి పోలీసులు కూడా రైతులకు అన్యాయం జరగడంలో ఒక కారణమని వారు వాపోయారు. ఓవైపు కలెక్టర్ ఆదేశించినప్పటికీ స్థానిక రెవెన్యూ అధికారులు తమకు న్యాయం చేయకపోగా, మరోవైపు పోలీసులు కూడా వాహనాల కట్టడికి చర్య తీసుకోక పోవడంతో తాము నిండా మునిగి పోయామని ఈ నష్టానికి బాధ్యత వహించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. ఇప్పటికీ పలుమార్లు స్థానిక రెవెన్యూ అధికారులకు తమకు జరిగిన పంట నష్టం అందుకు కారణమైన వారిపై చర్యలు తీసుకుంటూ తమకు నష్టపరిహారం చెల్లించాల్సిందిగా అర్జీలు ఇస్తున్నప్పటికీ అవి కేవలం అర్జీలుగా మిగిలిపోతున్నాయి తప్ప మాకు న్యాయం జరిగిన దాఖలాలు లేవని రైతులు అంటున్నారు. ఇప్పటికైనా తమ సమస్యను స్వయంగా జిల్లా కలెక్టర్ మీడియా, పత్రిక ముఖంగానైనా గమనించి తమకు న్యాయం చేసి నష్టపరిహారం ఇప్పించాల్సిందిగా వేడుకుంటున్నామని తలారి చెరువు బాధిత రైతులు వారి ఆవేదనను అక్షర టైమ్స్ తో పంచుకున్నారు.

# హెచ్ పి వి వైరస్ సోకకుండా ముందస్తుగా జాగ్రత్త తీసుకోవాలి: సర్పంచ్ ఏ.పార్వతి





**బుక్కరాయసముద్రం,మార్చి11.అక్షర టైమ్స్:** బుక్కరాయ సముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గ్రామ సర్పంచ్ ఏ.పార్వతి అధ్యక్షతన వైద్యాధికారి స్వాతి లక్ష్మి మరియు తెహరునిస ఆధ్వర్యంలో హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి స్వాతి లక్ష్మి మాట్లాడుతూ మహిళల జీవితాలను చిన్నాభిన్నం చేసే క్యాన్సర్ల లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ముందు వరుస లో ఉంటుంది. దీనినే సర్వైకల్ క్యాన్సర్ అని కూడా అంటారు ఈ వ్యాధి బారిన పడకుండా మహిళలు హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు 14 సంవత్సరా లు పూర్తి అయిన బాలికలకు వారి తల్లిదండ్రుల సమ్మతితో హెచ్ పి వి వైరస్ సోకకుండా ముందస్తుగా హెచ్ పి వి వ్యాక్సిన్ ఇస్తున్నామని తెలిపారు. గ్రామ సర్పంచ్ పార్వతీ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ హెచ్ పి వి వ్యాక్సిన్ పూర్తి ఉచితంగా వేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని 14 సంవత్సరాల వయసున్న బాలికలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మోహన్ రావు పి హెచ్ ఎన్ సుజాత సూపర్వైజర్ విజయలక్ష్మి హెల్త్ అసిస్టెంట్ ధనుంజయ ఆరోగ్య కార్యకర్తలు, యం ఎల్ హెచ్ పి లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫయాజ్ భాష ట్రస్ట్ ద్వారా పేదలకు చీరలు పంపిణీ



**తాడిపత్రి,మార్చి11.అక్షర టైమ్స్:** వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, ఫయాజ్ భాష ట్రస్ట్ నిర్వాహకుడు ఫయాజ్ భాష పేదలకు అత్యంత నాణ్యమైన చీరలను పంపిణీ చేశారు.దాదాపు 2000 మందికి పంపిణీ చేసిన ఈ కార్యక్రమం పార్టీ కి సంబంధించినది కాదన్నారు.పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని అత్యంత కరుణామయుడు అల్లా దీవెనలతో పేదల కోసం ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామన్నారు.దివ్య గ్రంథం ఖురాన్ లోని ప్రతి సూక్తి ఎదుటి వారి పట్ల ప్రేమ,దయ చూపాలని బోధిస్తుందన్నారు.చీరలు తీసుకున్న పేద మహిళలు అల్లా యొక్క చల్లని దీవెనలు ఫయాజ్ భాష కుటుంబం పై ఎల్లపుడు ఉండాలని ప్రార్థించారు.

# ఘనంగా అహుడా చైర్మన్ జన్మదిన వేడుకలు





**అనంతపురం,మార్చి11.అక్షర టైమ్స్:** జనసేన పార్టీ ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టిసి వరుణ్ జన్మదిన వేడుకలను వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతపురం పట్టణంలోని స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీ నందు మీనాక్షి సమ్మిళిత అందుల హాస్టల్ నందు ఉన్న సభ్యులతో కలిసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ ఇమామ్ హుస్సేన్, పెద్దలు రమణ, జనసేన జిల్లా కార్యదర్శి రాపా ధనుంజయ, విజయలక్ష్మి, జనసేన నాయకులు జగదీష్, తేజ రాయల్, అనసూయ, విశ్వ నాథ్, సంపత్, ఇస్మాయిల్, లక్ష్మీనారాయణ, కృష్ణ, ఆర్య, తదితరులు పాల్గొన్నారు.

## చందక్ చర్ల ఎస్సీ కాలనీకి త్రాగునీటి సమస్య పరిష్కారం

**- ఎమ్మెస్ రాజు కృషితో కొత్త బోరు,పైప్‌లైన్ ఏర్పాటు**



**మడకశిర,మార్చి11.అక్షర టైమ్స్:** మడకశిర నియోజకవర్గ శాసనసభ్యుడు ఎమ్మెస్ రాజు కృషి ఫలితంగా చందక్ చర్ల ఎస్సీ కాలనీ ప్రజలకు చాలా కాలంగా ఎదురవుతున్న త్రాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. ఒక్క వారంలోనే కొత్త బోరు వేయించి పైప్‌లైన్ ఏర్పాటు చేసి త్రాగునీరు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యుడు, సత్యసాయి జిల్లా ఎస్సీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెస్ రాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ గుండు మాలతిప్పేస్వామి కీలక పాత్ర పోషించారు. వారి కృషి వలన కాలనీ ప్రజలు ఇకపై నీటి ఇబ్బందులు లేకుండా జీవించగలుగుతున్నారు. ఎస్సీ కాలనీ మహిళలు ఎమ్మెల్యే, గుండు తిప్పే స్వామికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే చందక్ చర్ల టిడిపి నాయకులు కే ఆంజనేయులు, కేవి కిష్టప్ప మరియు ఇతర ఎస్సీ కాలనీ నాయకులు కూడా ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీకి ధన్యవాదాలు తెలిపారు.

## మడకశిరలో డా" డి.శ్రీనివాసమూర్తి సన్మానం

**- బాలల హక్కుల కమిషన్ సభ్యుడికి ఘన సత్కారం**

**- ఎమ్మెల్యే ఎంఎస్ రాజు చేతులమీదుగా సన్మానం**



**మడకశిర,మార్చి11.అక్షర టైమ్స్:** మడకశిర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ బోర్డు సభ్యుడిగా నియమితుడైన డాక్టర్ శ్రీనివాసమూర్తిని టిడిపి జిల్లా అధ్యక్షుడు మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ మండల కన్వీనర్లు సింగిల్ విండో అధ్యక్షులు క్లస్టర్ ఇన్చార్జులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు ఈ సన్మానం ద్వారా స్థానిక ప్రజాప్రతినిధులు బాలల హక్కుల పరిరక్షణకు తమ మద్దతు తెలియజేసి కమిషన్‌లో నియామకం ప్రాంతానికి గౌరవకరంగా నిలిచిందని అభిప్రాయపడ్డారు.

## రైతులంటే ఇంత నిర్లక్ష్యమా

**- సమయానికి రాని అధికారులతో రైతుల ఇక్కట్లు**



**పెద్దవడుగూరు,మార్చి11.అక్షర టైమ్స్:** ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రైతుల పక్షాన పనిచేస్తున్న అని చెబుతుండగా కానీ పెద్దవడుగూరు మండలంలో అందుకు భిన్నంగా కొనసాగుతోంది. అందుకు నిదర్శనం మండలంలోని గుత్తి అనంతపురం ఆర్ఎస్ కే వద్ద ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ఈ కేవైసీ చేయించుకోవాలని ఉద్దేశంతో రైతులు అధికారుల కోసం. ఈకేవైసీ వేసి వేసవికాలం తొందరగా ఇంటికి పోవాలని ఆత్రుతతో రైతులు ఉంటుండగా ఇక్కడ మాత్రం అధికారులు 11 గంటలకు అవుతున్న కార్యాలయానికి రాకపోవడంతో విసుగు చెందారు. సర్వేలంటూ కార్యాలయానికి సరైన సమయానికి రాకపోవడంతో తాము ఎన్నో ఇబ్బందులు పడాల్సి వస్తుందని రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. రైతులంటే ఇంత నిర్లక్ష్యమా అంటూ ఆవేదన చెందుతున్నారు. చాలా గ్రామాల్లో ఇలాంటి సమస్యలే ఉత్పన్నమవుతున్న ఉన్నతాధికారులు వీరిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం ఇప్పటికైనా రైతులపై కనికరం చూపి కార్యాలయల వైపు తిప్పుకోకుండా వారి సమస్యలను వెంటనే పరిష్కరించేలా చూడాల్సిన బాధ్యత వ్యవసాయ అధికారులపై ఉంది

## కొత్త విద్యుత్ స్తంభం ఏర్పాటు

**అక్షర టైమ్స్ కథనానికి స్పందన**


తెలుగు దినపత్రిక అక్షర టైమ్స్ మా అక్షరం ప్రజల పక్షం
epaper.akshratimes.com
02 Mar 2026 - Page 2
విరిగిన విద్యుత్ స్తంభంతో పొంచి ఉన్న ప్రమాదం



**పెద్దవడుగూరు,మార్చి11.అక్షర టైమ్స్:** మండల కేంద్రం నుంచి జి.కొట్టాలపల్లి గ్రామానికి వెళ్లే రహదారి పక్కనే విరిగిన విద్యుత్ స్తంభం స్థానంలో విద్యుత్ శాఖ అధికారులు నూతన స్తంభాన్ని ఏర్పాటు చేశారు. ' విరిగిన విద్యుత్ స్తంభం తో పొంచి వున్న ప్రమాదం' అంటూ అక్షర టైమ్స్ దినపత్రికలో కథనం వెలువడిన సంగతి విధితమే. ఇందుకు స్పందించిన అధికారులు తక్షణం నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. దీంతో మండల ప్రజలు అక్షర టైమ్స్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## డోన్ ముక్కల దేవర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం





**గుంతకల్,మార్చ్11.అక్షర టైమ్స్:**-(గుమ్మనూరు హరి) అనంతపూర్ జిల్లా గుంతకల్ మండలం డోన్ ముక్కల రోడ్ల ఏరియా లో నివాసం ఉంటున్న టిడిపి నాయకుడు కొత్తపల్లి గిడ్డయ్య ప్రత్యేక ఆహ్వానం మేరకు పాల్గొనడం జరిగినది అలాగే గిడ్డయ్య గారి అతిథ్యాన్ని స్వీకరించిన గుంతకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుంతకల్ మండలం ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి పాల్గొనడం జరిగినది ప్రజలు మాట్లాడుతూ డోన్ ముక్కల దేవర కార్యక్రమంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుంతకల్ మండల ఇన్చార్జ్ నారాయణస్వామి చాలా సంతోషంగా వ్యక్తం చేశారు ప్రతి చిన్న దేవర పెద్దదేవర ప్రతి కార్యక్రమంలో ఎమ్మెల్యే మరియు గుంతకల్ మండల ఇన్చార్జ్ పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ప్రజలు వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గుంతకల్ పట్టణ మండల కూటమి నాయకులు మరియు కార్యకర్తలు టిడిపి నాయకులు మరియు డోన్ ముక్కల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది

## ప్రతి వార్డులో సమస్యలను పరిశీలిస్తున్న మునిసిపల్ కమిషనర్ లక్ష్మీదేవి





**గుంతకల్,మార్చ్11.అక్షర టైమ్స్:**-(గుమ్మనూరు హరి): మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి ప్రతి వార్డుల సమస్యలు పరిష్కరిస్తే ముందుకు సాగుతున్నారు ఈ నేపథ్యంలో బుధవారం 32 వార్డు కౌన్సిలర్ సుధాకర్ వార్డు గురించి సమస్యలను పరిశీలిస్తున్న మునిసిపల్ కమిషనర్ లక్ష్మీదేవి 32 వ వార్డు కౌన్సిలర్ సుధాకర్ మాట్లాడుతూ వార్డులో సమస్యల గురించి చెప్పుతూ పలు సమస్యలు గురించి రోడ్ల గురించి కాలువల గురించి చెప్పడం జరిగినది అలాగే వార్డుల సమస్యలన్నీ పూర్తి చేయాలని కోరారు అలాగే మునిసిపల్ కమిషనర్ లక్ష్మీదేవి మాట్లాడుతూ మునిసిపల్ సిబ్బందితో మాట్లాడుతూ వీలైనంత తొందరగా వార్డులో సమస్యలు తీర్చాలని చెప్పారు అలాగే ప్రజలకు గాని ఏరియాలో గాని ఎటువంటి ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని అని మున్సిపాలిటీ సిబ్బందితో అనడం జరిగినది ఈ కార్యక్రమంలో 32 వ వార్డు సుధాకర్ తో పాటు మునిసిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగినది ప్రజలు మాట్లాడుతూ వార్డు పనులు గాని వార్డు సమస్యలు గానీ చాలా తొందరగా పని చేపిస్తున్న కమిషనర్ లక్ష్మీదేవి గారికి కృతజ్ఞతలు ప్రజలు తెలియజేస్తున్నారు

## సి.కె.పల్లి కే జి బి వి జూనియర్ కాలేజీ బాలికల ప్రవేశాలు ప్రారంభం

**చెన్నేకొత్తపల్లి,మార్చి11.అక్షర టైమ్స్:** శ్రీ సత్యసాయి జిల్లాలోని సి.కె.పల్లి లో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కే జి బి వి) ఽ జూనియర్ కాలేజీలో 2026--27 విద్యా సంవత్సరానికి 6వ తరగతి మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం (ఎంపీసీ) లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి.

ముఖ్యమైన తేదీలు: ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రారంభం: 12 మార్చి 2026.దరఖాస్తు చివరి తేదీ: 01 ఏప్రిల్ 2026 సెలక్షన్ జాబితా 13 ఏప్రిల్ 2026 న ప్రకటిస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు.

**సీట్ల వివరాలు:** 6వ తరగతి 40 సీట్లు,ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం (ఎంపీసీ) -- 40 సీట్ల కలవు.అర్హత ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న బాలికలు లేదా 10వ తరగతి ఉత్తీర్ణత పొందిన బాలికలు దరఖాస్తు చేయవచ్చు. కుటుంబ వార్షిక ఆదాయం పరిమితి గ్రామీణ ప్రాంతాలు రూ.1,20,000 లోపు పట్టణ ప్రాంతాలురూ.1,44,000 లోపు ఉండాలని ప్రిన్సిపాల్ తెలిపారు.రిజర్వేషన్ మైనారిటీ, ఎస్.టి, ఎస్.సి, బి.సి, అనాథలు, సెమీ అనాథలు, పీహెచ్‌సీ కేటగిరీలకు ప్రభుత్వ నిబంధన మేరకు వారికి సంక్రమించిన రిజర్వేషన్లు ప్రకారం మెరిట్ జాబితా విడుదల చేస్తామని తెలిపారు. సీట్లు పొందిన బాలికలకు ఉచిత హాస్టల్ సౌకర్యంతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు మరియు




నోటుబుక్స్,ఉచిత యూనిఫారం. (బ్రేక్‌ఫాస్ట్, లంచ్, స్నాక్స్, డిన్నర్) ఇంగ్లీష్ మీడియం బోధన అనుభవజ్ఞులైన బోధనా సిబ్బంది డిజిటల్



లెర్నింగ్ / కంప్యూటర్ విద్య లైబ్రరీ సౌకర్యం క్రీడలు మరియు ఆటలు ఆరోగ్య పరీక్షలు మరియు వైద్య సేవలు భద్రత కలిగిన క్యాంపస్ లైఫ్ స్కిల్ ఎడ్యుకేషన్- పోటీ పరీక్షల కోసం మార్గదర్శనం కావున అర్హత కలిగిన బాలికలు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని మరిన్ని వివరాలకు kgbvckpalli@gmail.com ఫోన్: 9963032994 సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# అటవీ సంపద బొగ్గులబట్టీలపాలు

**కళ్ళ ఎదుటే మొద్దులు, కట్టెల లోడ్లు వెలుతున్న పట్టించుకోని అధికారులు**



**పామిడి,మార్చి11.అక్షర టైమ్స్:** పామిడి మండల పరిసర ప్రాంతాలు, మరియు చుట్టుప్రక్కల మండలాల పరిసర ప్రాంతాలలో పచ్చని చెట్లను అక్రమంగా నరికి మెదులు బొగ్గుల భక్తులకు, కొమ్మలను ఇటుక పెల్లల బట్టీలకు తరలిస్తున్న ఘటనలు రోజు రోజుకి పెరుగుతున్నాయి. గ్రామాల సమీపంలోని పొలాల గట్టులకు



ఉన్న చెట్లను కోత రంపాల మిషన్లతో కోసి, కొమ్మలను ఇటుక బట్టీలకు, మొదలను జెసిబి యంత్రాలతో పెకళించి వాటిని బొగ్గుల బట్టీలకు నిరంతరం దుండగులు తరలిస్తున్నారు. నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొక్కలనుపెంచండి,కాలుష్యాన్ని తరిమి కొట్టండి, పచ్చదనం పల్లెలకు వెలుగు, కాలుష్యం లేని వాతావరణంతో ప్రజల ఆరోగ్యాలను కాపాడుకుందాం, ఇంటింటికి చెట్టు ఇంటిల్లపాది ఆరోగ్యానికి మెట్టు లాంటి నినాదాలు పామిడి మండలాని వర్తించడం లేదని. సంబంధిత అధికారులు ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోవడం లేదని,ఇలాంటి అధికారుల వైఖరికి నిదర్శనంగా పాముని పట్టణంలోని పరిసర ప్రాంతాలలో వందల కొలది ఇటుక బట్టీలు బొగ్గు బట్టీల పరిశ్రమలు మితి మీది పోయాయని. సమాచారాన్ని సంబంధిత అధికారులకు ప్రజలు అందవేసిన ఏదో ఒక కుంటిసాగుతో సమయం తప్పిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. బట్టీలవారితో ముడుపుల కోసం కుమ్మక్కైనందునే కళ్ళేదుట మొద్దుల లోడ్లు తరలిపోతున్న పట్టించుకోరని ప్రజలు వాపోతున్నారు. గుంతకల్ నియోజకవర్గం పరిసర ప్రాంతంలోని



అటవీ సంపద అంతయు ట్రాక్టర్లలో పామిడి మండల కేంద్రంలోని బొగ్గులు,ఇటుకల ఫ్యాక్టరీలకు సరఫరా చేయడానికి కొందరు అదే వృత్తిగా జీవనం గడుపుటకు జెసిబి యంత్రాలు,కోతమిషన్లు, ట్రాక్టర్లు తెచ్చారని, వారు ఈ ఫ్యాక్టరీలకు నువ్వా నేనా అని పోటీ పడి నియోజకవర్గ పరిసర ప్రాంతాలలోని అటవీ సంపదలను, పచ్చదనాన్ని కొల్లగొడుతున్నారని, వీరి వల్ల ఆహ్లాదకరమైన వాతావరణం కరువై కాలుష్య వాతావరణంతో ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని, మేధావులు, రాజకీయపండితులు, ప్రజలు, వాపోతున్నారు. వీటి పట్ల నిమ్మకు నీరు ఎక్కినట్లు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులపై జిల్లా అధికారులు చర్యలు తీసుకొని అటవీ సంపదలు కాపాడవలసినదిగా ప్రజలు కోరుతున్నారు.

## భక్తి శ్రద్ధలతో శ్రీఅనఘా ఆత్రేయ దత్త పాలుకా క్షేత్రంలో వ్రతం నిర్వహణ





**పామిడి,మార్చి11.అక్షర టైమ్స్:** పామిడి పట్టణంలోని శ్రీఅనఘా ఆత్రేయదత్త పాదుకాక్షేత్రంలోని ఎస్ జి ఎస్ ఆశ్రమంలో పూజ్య గురువులు శ్రీగణపతిసచ్చిదానంద స్వామీజీ,మరియు శ్రీ బాల స్వామీజీ వారి అనుగ్రహంతో బుధవారం శ్రీ అనఘా వ్రతంను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, సామూహిక వ్రతాచరణ మహామంగళ హారతి నిర్వహించి వచ్చినభక్తులకు తీర్థ ప్రసాదం అందజేశారు. అనంతరం క్షేత్ర సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించగా,డి.మధుకర్, ఉషారాణి కుటుంబం (పామిడి) సహాసేవాకర్తలుగా సహకరించారు.

## డాక్టర్ ఆఫ్తాజ్ ఆధ్వర్యంలో ఘనంగా హెచ్పీవీ వ్యాక్సిన్ కార్యాలయం ఆరంభం

**ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీటీసీ ప్రభావతి**

**ఎంపీపీ కంభం చంద్ర శేఖర్ రెడ్డీ**





కళ్యాణదుర్గం,మార్చి11.అక్షర టైమ్స్: అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండల కేంద్రం లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ అఫ్ తాబ్ ఆధ్వర్యంలో బుధవారం హెచ్పీవీ వ్యాక్సిన్ ప్రారంభోత్సవం జరిగింది.ఈ కార్యక్రమం నాకు ముఖ్య అతిథిగా స్థానిక ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి జెడ్పిటిసి ప్రభావతి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వైద్యాధికారి మాట్లాడుతూ గత నెల ఫిబ్రవరి 28వ తారీఖున ప్రధానమంత్రి మోడీ అజ్మీర్లోను మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజయనగరంలో హెచ్పీవీ వ్యాక్సిన్ ప్రారంభోత్సవం చేశారని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ జిల్లా కలెక్టర్ డిఎంఅండ్ హెచ్ ఓ ఆదేశాల మేరకు నేటి నుండి జిల్లాలో వ్యాక్సిన్ వేస్తున్నామని తెలిపారు. 14 ఏళ్ల బాలికలకు తల్లిదండ్రుల సమ్మతితో హెచ్పీవీ వాక్సిన్ వేస్తున్నామని ఈ టీకా వల్ల గర్భాశయ:ముఖ ద్వారా క్యాన్సర్ నివారించవచ్చునని తెలిపారు. మండలం మొత్తం 436 మంది బాలికలు ఉండగా ఈరోజు 73 మంది బాలికలకు వ్యాక్సిన్ వేసినట్లు ఆయన తెలియజేశారు. గురువారం వేపులపర్తి సంతే కొండాపురం మరియు బ్రహ్మసముద్రం కేజీబీవీ గురుకుల పాఠశాల బాలికలకు వ్యాక్సిన్ వేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాణి ఎస్తేర్ పీహెచ్ఎన్ ఆది భాయమ్మ సూపర్వైజర్ రామలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ పాలే పోగు జాన్సన్ బాబు,వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెక్కభజన గజ్జెల పూజ కార్యక్రమంకు సహాయం చేసిన

**- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి**



**బుక్కరాయసముద్రం,మార్చి11. అక్షర టైమ్స్:** సిద్దారంపురం గ్రామంలో చెక్కభజన గజ్జెల పూజ కార్యక్రమంకు 20000/- రూపాయలు అందజేసిన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి బుక్కరాయసముద్రం మండలం సిద్దారంపురం గ్రామంలో మార్చ్ 14 న శనివారం నాడు నిర్వహిస్తున్న చెక్కభజన గజ్జెల పూజ కార్యక్రమం ఖర్చులా నిమ్మితం రూ.20000రూపాయలు అందజేసిన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి ఈ కార్యక్రమంలో గురువు లక్ష్మినారాయణ,డప్పు మాస్టారు కాటమయ్య,బండారు గోవర్దన్, కుళ్లాయప్ప, రామాంజి, నాగార్జున,గణేష్,నాగేంద్ర, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## (క్రైస్తవ సమాధులను కాపాడండి క్రైస్తవుల ఆవేదన) వార్త కు అధికారుల స్పందన

**అక్షర వార్తకు స్పందన.**






తెలుగు దినపత్రిక అక్షర టైమ్స్ మా అక్షరం ప్రజల పక్షం
epaper.akshratimes.com
03 Mar 2026 - Page 2
క్రైస్తవ సమాధులను కాపాడండి : క్రైస్తవుల ఆవేదన

**పామిడి,మార్చి11.అక్షర టైమ్స్:** స్థానిక పామిడి పట్టణంలోని క్రైస్తవ సమాధులను కాపాడండి క్రైస్తవుల ఆవేదన అను శీర్షిక గత వారంలో రెండవ తేదీన అక్షర దినపత్రికలో వచ్చిన వార్తకు స్పందన చేకూర్చినది. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదుట బీసీసీ రోడ్ ప్రక్కన ఉన్నటువంటి క్రైస్తవుల స్మశాన వాటికలో పురాతన ఊట కాలవలు కంపచెట్లతో జమ్ము గడ్డి వేపుగా పెరిగి అందులో ప్రవహించే పట్టణంలోని మురికి నీరు ముందుకి ప్రవహించక కాలవలని మురికి నీరు పొర్లి స్మశానవాటికలోనికి ప్రవహించడంతో సమాధులను జలమయమైనవి. ఆదుర్గంధపు మురికి నీరు వాసనకు బాటసారులు వాహనదారులు బస్సు ప్రయాణికులు తాళలేక ముక్కులు మూసుకొని ఊపిరి బిగబట్టుకొని వెళ్లేవారు. బుధవారం ఆ సమస్యను సంబంధిత అధికారి డిప్యూటీ ఎంపీడీవో (ఇఒ) అస్వర్తనాయుడు, తనసిబ్బంది దగ్గరుండి జెసిబి యంత్రాంగంతో స్మశాన వాటికకు మూడు వైపుల ఉన్న కాలువలను పూటీక తోపాటు కంపచెట్లు, జంబు,గడ్డి,చెత్తాచెదారం తీసివేయడంతో కుంటలా నిండి ఉన్న మురికి నీరు అంతయు పారిపోయినది. ఇందులకు స్మశాన వాటికకు నలువైపులా ఉన్న కాలనీలు బస్టాండ్ వాసులు బాటసారులు వాహనదారులు బస్సుప్రయాణికులు అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈవో అశ్వర్థ నాయుడుకి ఆయన సిబ్బందికి అందరు అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్యే ఎమ్మెస్.రాజు గ్రామాలలో తాగునీటి సమస్యపై ఆకస్మిక పర్యటన





**రొళ్ళ,మార్చి11.అక్షర టైమ్స్:** మండలంలో తాగునీటి సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తూ బుధవారం రొల్ల మండలంలోని కొడగార్లగుట్ట, హనుమంతనపల్లి బి.జి.హళ్ళి హైస్కూలు, కొడగార్ల గుట్ట తండా స్కూలు, రత్నగిరి,రంగన్న పల్లి, వెంకట మ్మపల్లి పలు గ్రామాలలో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆకస్మిక పర్యటన చేశారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను స్వయంగా పరిశీలించి అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి పలు సమస్యలను తక్షణ పరిష్కారం చూపడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి నిర్లక్ష్య పనుల్లో అభివృద్ధికి నోచుకొని మరుసరా నేడు మన కూటమి ప్రభుత్వంలో ప్రగతి పథంలో పయనిస్తుందని ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేని కొందరు పనిగట్టుకొని సృష్టిస్తున్న కుట్రపూరిత, అసత్య ప్రచారాల పట్ల ప్రజలు అప్రతపంగా ఉండి వారికి తగిన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. మీ సేవకుడిగా నా కార్యాలయం తలుపులు, నా మొబైల్ కు 24 గంటలు అందుబాటులోనే ఉంటాను మీకు ఏ కష్టం వచ్చినా సమస్యను ఒక చిన్న మెసేజ్ ను నా దృష్టికి పంపించిన తక్షణమే స్పందిస్తానని తెలియజేశారు. గ్రామాలలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను రోడ్డుపలలను పర్యవేక్షించడం జరిగిందని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవకలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ,మండల కన్వీనర్లు, సింగిల్ విండో అధ్యక్షులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీ హోల్డ్ భూములపై నిషేధం మరో నెలపాటు పొడిగింపు రైతులకు ఇబ్బందులు

- ఎంక్వైరీ పేరుతో తరచూ నిషేధం పొడిగించడం సబబు కాదు: సిపిఐ నాయకులు చల్లా శ్రీనివాసులు




**ముదిగుబ్బ,మార్చి11.అక్షర టైమ్స్:** ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్‌పై విధించిన నిషేధాన్ని మరో నెలపాటు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం సబబు కాదని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు విమర్శించారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, 2003కు ముందు అసైన్డ్ చేయబడిన భూములకు 20 ఏళ్ల సీనియార్టీ పూర్తయిన నేపథ్యంలో వాటిని నిషేధిత జాబితా నుంచి తొలగించి శాశ్వత హక్కులు కల్పించేందుకు 2023లో అప్పటి ప్రభుత్వం ఫ్రీ హోల్డ్ చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. దీని ద్వారా సుమారు 13.59 లక్షల ఎకరాల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి ఫ్రీ హోల్డ్‌గా ప్రకటించినట్లు తెలిపారు. అయితే 2024లో అధికారం చేపట్టిన కొత్త ప్రభుత్వం ఈ భూముల వ్యవహారంలో భారీ అక్రమాలు జరిగాయని పేర్కొంటూ రిజిస్ట్రేషన్‌లపై నిషేధం విధించడంతో పాటు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ నేతృత్వంలో విచారణ కమిటీని కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విచారణ కమిటీ ఏర్పాటు చేసి దాదాపు 20 నెలలు గడిచినా ఇప్పటివరకు స్పష్టమైన నిర్ణయం తీసుకోకుండా నిషేధాన్ని తరచూ పొడిగించడం వల్ల ఫ్రీ హోల్డ్ జాబితాలో ఉన్న అసైన్డ్ భూముల రైతులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని అన్నారు. గత ఏడాది సెప్టెంబర్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2 నుంచి ఈ నిషేధాన్ని ఎత్తివేస్తామని ప్రకటించినప్పటికీ అది అమలు కాలేదన్నారు. తర్వాత అక్టోబర్ 2 కాకుండా నవంబర్ 11 వరకు పొడిగిస్తామని ప్రకటించి, ఇప్పటివరకు నిషేధాన్ని ఎత్తివేయకుండా పదేపదే పొడిగిస్తూ వస్తున్నారని విమర్శించారు. ఇటీవల కూడా మరో నెలపాటు నిషేధాన్ని పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం చూస్తే ప్రభుత్వంలో సమన్వయం లోపం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. అసైన్డ్ భూములు కలిగి ఫ్రీ హోల్డ్ జాబితాలో ఉన్న అర్హులైన రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ భూములపై ఉన్న నిషేధాన్ని తక్షణమే ఎత్తివేయాలని సిపిఐ నాయకులు చల్లా శ్రీనివాసులు ప్రభుత్వాన్ని కోరారు.

## కదిరి ఘటనను రాజకీయం చేయొద్దు : ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

- గాయపడిన భక్తులకు పూర్తి వైద్యం - అవసరమైతే ఉద్యోగం
- గాయపడిన వారికి రూ.లక్ష సాయం - కాలు గాయపడిన వారికి రూ.5 లక్షల వ్యక్తిగత సహాయం



**కదిరి,మార్చి11.అక్షర టైమ్స్:** కదిరి రథోత్సవంలో జరిగిన చిన్నపాటి ఘటనను రాజకీయంగా మలచి ఆలయానికి, పట్టణానికి చెడ్డపేరు తీసుకురావద్దని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. అనంతపురంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ పలు అంశాలపై స్పందించారు. కదిరి రథోత్సవంలో చిన్నపాటి ఘటన కారణంగా ఐదుగురు భక్తులు గాయపడ్డారని, అదృష్టవశాత్తు ఎవరూ ప్రాణాలు కోల్పోలేదని తెలిపారు. గాయపడిన వారికి ప్రభుత్వం, దేవస్థానం తరపున పూర్తి వైద్య చికిత్స అందిస్తున్నామని, వారికి ఒక్క రూపాయి కూడా భారం పడకుండా అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. గాయపడిన వారిలో ఎవరైనా శాశ్వతంగా వికలాంగులైతే దేవాలయంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదే విధంగా గాయపడిన ప్రతి ఒక్కరికి రూ.1 లక్ష చొప్పున వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు. అలాగే కాలు తీవ్రంగా గాయపడిన వారికి వ్యక్తిగతంగా రూ.5 లక్షల సహాయం అందించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రథోత్సవంలో పూర్వం నుంచే ఉన్న ఆచారాలు, సంప్రదాయాలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే చెప్పారు. అందుకే రథాన్ని లాగేందుకు పాత పద్ధతిలోనే తెడ్లు వేయడం జరుగుతోందన్నారు. ఈసారి రథోత్సవంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా భారీగా భక్తులు పాల్గొన్నారని, అందుకే చిన్న సంఘటనను పెద్దదిగా చూపిస్తూ కొందరు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. వైసీపీ నేతలపై కూడా ఎమ్మెల్యే విమర్శలు గుప్పించారు. బాబాయ్--అబ్బాయి అనుబంధం గురించి జగన్‌కు బాగా తెలుసని, గతంలో ఒక బాబాయ్ హత్య విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించారని వ్యాఖ్యానించారు. తిరుమలలో నెయ్యి కల్తీ జరిగిందని సుబ్బారెడ్డి స్వయంగా ఒప్పుకున్నారని కూడా ఆయన పేర్కొన్నారు. పులివెందుల పక్కనే ఉన్నప్పటికీ వైఎస్ జగన్ ఎప్పుడైనా కదిరి ఆలయానికి వచ్చారా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. పట్టువస్త్రాల సమర్పణకు సతీమణితో కలిసి ఆలయానికి వచ్చే నాయకులు ఆలయాల గురించి మాట్లాడితేనే బాగుంటుందని అన్నారు. ఆలయాల ఆచారాలు, రథోత్సవాల సంప్రదాయాల గురించి అవగాహన లేకుండా విమర్శలు చేయడం సరికాదని సూచించారు. రథోత్సవ ఘటనపై రాజకీయ విమర్శలు చేస్తున్న వారిని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, గాయపడిన వారిని కనీసం వారి పార్టీ నాయకులు పరామర్శించారా అని ప్రశ్నించారు. అక్కడ ఎవరైనా మరణించి ఉంటే శవ రాజకీయాలు చేసేందుకు వచ్చేవారని ఆయన ఆరోపించారు. కదిరి అభివృద్ధి కోసం పలు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రథోత్సవ సమయంలో రథం సులభంగా తిరువీధుల్లోకి వెళ్లేలా రోడ్లను వెడల్పు చేసే పనులు చేపడతామని చెప్పారు. కదిరి పట్టణానికి చెడ్డపేరు తీసుకురావడం ఎవరికీ మేలు చేయదని, గతంలో కదిరిలో జరిగిన సంఘటనలను మళ్లీ గుర్తుచేస్తూ విషం చిమ్మే ప్రయత్నాలు చేయవద్దని హెచ్చరించారు. బీజేపీ నాయకుల విషయంపై స్పందిస్తూ, ఆ పార్టీకి చాలా మంది నాయకులు ఉన్నారని, వారంతా తమంతట తాము నాయకులమని భావించడం సరైనది కాదన్నారు. బీజేపీ నేతలను పిలవకూడదనే ఉద్దేశం తమకు లేదని స్పష్టం చేశారు. కదిరిలో తనను రాజకీయంగా లేకుండా చేస్తామని గతంలో చాలా మంది అన్నారు కానీ వారు ఇప్పుడు ఎక్కడున్నారో ప్రజలే చూస్తున్నారని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఇప్పటికైనా జగన్‌మోహన్ రెడ్డి రాజకీయాలు మాని సహకరించాలని హితవు పలికారు.

(బాక్స్): "చిన్న ఘటనను పెద్దది చేసి రాజకీయ లాభం పొందాలని చూస్తున్నారు. గాయపడిన భక్తులకు ప్రభుత్వం తరపున పూర్తి సహాయం అందుతుందని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు.

## ముదిగుబ్బ మండలంలో వైఎస్సార్సీపీ పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి సమావేశాలు



**ముదిగుబ్బ,మార్చి11.అక్షర టైమ్స్:** శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం లో ధర్మవరం మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గారి ఆదేశాల మేరకు వైఎస్సార్సీపీ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడం కోసం ముదిగుబ్బ మండలంలో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముదిగుబ్బ మండలం సానెవారిపల్లి పంచాయతీ పరిధిలోని ఎన్.ఎస్.పీ కొట్టాల మరియు మల్లమ్మ కొట్టాల గ్రామాల్లో పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ముదిగుబ్బ మండల కన్వీనర్ సి.వి. నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో, అబ్జర్వర్ దామనుపల్లి సుధాకర్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు. గ్రామాల్లో పార్టీని బలోపేతం చేయడం, కార్యకర్తలను సమన్వయం చేయడం, భవిష్యత్ కార్యక్రమాలను విజయవంతం చేయడం వంటి అంశాలపై నాయకులు కార్యకర్తలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ మండల ఉప కన్వీనర్ మీ సేవ చంద్ర, శ్రీనాథ్, మల్లికార్జున, రమణ రెడ్డి, శ్రీరాములు, మాధవరెడ్డి, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని వివిధ విభాగాల సభ్యులు, గ్రామ పెద్దలు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పార్టీ కార్యక్రమాలను గ్రామ స్థాయిలో మరింత చురుకుగా నిర్వహిస్తూ ప్రజలతో మమేకం కావాలని నాయకులు కార్యకర్తలకు సూచించారు.

## ఈనెల 13న బహిరంగ సభ సమావేశంలో ఎంపీడీవో వెంకటేశు



**ధర్మవరం,మార్చి11.అక్షర టైమ్స్:** మార్చి నెల 13వ తేదీన 19వ విడత సామాజిక తనిఖీ నిర్వహణ నిర్వహణలో భాగంగా బహిరంగ సమావేశం ఉదయం 10 గంటలకు ప్రజావేదిక బహిరంగ సభను ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటేశు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ 01.4.2024 నుండి 31. 3. 2025 మధ్యకాలంలో ధర్మవరం మండలంలో జరిగిన వివిధ పనులకు12.1.26 నుండి ఈనెల 12వ తేదీ నుండి2.3.26 వరకు సామాజిక తనిఖీ బృందములు అన్ని గ్రామ పంచాయతీలలో తనిఖీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సభలో సామాజిక తనిఖీ ద్వారా గుర్తించిన అంశాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. కావున ఈ ప్రజా వేదిక బహిరంగ సభకు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, గ్రామపంచాయతీ సర్పంచులు, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి, వెలుగు పంచాయతీ, ఇంజనీరింగ్ శాఖ, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ సిబ్బంది, ఎస్ఎస్సి ఏ ఏ ఈ, ఉపాధి హామీ శ్రామికులు తప్పక హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

## ఉన్నత విద్య-భవిష్యత్తు అవకాశాలు అంశంపై అవగాహన సదస్సు : ప్రిన్సిపాల్ ముసలి రెడ్డి



**ధర్మవరం,మార్చి11.అక్షర టైమ్స్:** పట్టణంలోని శ్రీనివాస డిగ్రీ అండ్ పీజీ కళాశాల యందు డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థుల కోసం ఉన్నత విద్య-భవిష్యత్తు అవకాశాలు అనే అంశంపై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ముసలి రెడ్డి తెలిపారు. మాట్లాడుతూ ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా ఎస్కే యూనివర్సిటీ ప్రొఫెసర్లు డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యూషన్ ప్రొఫెసర్ జి.వి. రమణ ప్రొఫెసర్ ముని నారాయణప్ప ముఖ్య అతిథులుగా రావడం జరిగిందన్నారు. సదస్సులోని ముఖ్యాంశా లలో పీజీ సెట్ అవగాహన: డిగ్రీ పూర్తి కాగానే పీజీ సెట్ ఎంట్రెన్స్ పరీక్షలకు ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలి, ఆన్‌లైన్ ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. కోర్సుల ఎంపిక: మారుతున్న కాలానికి అనుగుణంగా ఏయే పీజీ కోర్సులు చేస్తే త్వరగా ఉపాధి లభిస్తుంది ఏ విభాగాల్లో ఉన్నత అవకాశాలు ఉన్నాయో ప్రొఫెసర్లు దిశానిర్దేశం చేశారు.

**నైపుణ్యాభివృద్ధి:** ఉన్నత విద్యలో రాణించాలంటే కేవలం సబ్జెక్టు జ్ఞానమే కాకుండా, విశ్లేషణాత్మక నైపుణ్యాలు కూడా అవసరమని వారు విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని యూనివర్సిటీ స్థాయి ప్రొఫెసర్లతో ఇలాంటి అవగాహన సదస్సులు నిర్వహించడం తమ కళాశాల ప్రత్యేకత అని కొనియాడారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పీజీ సెట్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇఫ్తార్ విందు పాల్గొన్న నియోజకవర్గ ముస్లిం సోదరులు

- ముస్లిం సోదర,సోదరీమణులకు నియోజకవర్గ ప్రజలకు ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన: ఎమ్మెల్యే అమిలినేని





**కళ్యాణదుర్గం,మార్చి11.అక్షర టైమ్స్:** అల్లా కృపా కటాక్షాలు ఎల్లవేళలా అందరికి ఉండాలి,కళ్యాణదుర్గం ప్రజావేదికలో ఎమ్మెల్యే ఇచ్చిన ఇఫ్తార్ విందుకు నియోజకవర్గ వ్యాప్తంగా వేలాదిగా తరలివచ్చిన ముస్లిం, మైనార్టీ సోదరులు ప్రత్యేక ప్రార్థనల అనంతరం విందులో పాల్గొన్న ముస్లిం సోదరులు అల్లా దీవెనలతో మంచి వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండాలని అల్లా దీవెనలతో, ముఖ్యమంత్రి బీటీపీ పనులు పూర్తి చేసి 114 చెరువులకు కాకుండా 143 చెరువులకు నీరందిస్తామని చెప్పడం చాలా సంతోషం.హార్టికల్చర్ హబ్ గా ఉన్న ఈ ప్రాంతానికి కృష్ణా జలాలు అందించి సస్యశ్యామలం చేస్తాం,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చొరవతో మరింత అభివృద్ధి చేసి తీరుతాం అన్నారు. స్థానిక కళ్యాణదుర్గం ప్రజా వేదిక నందు ఎమ్మెల్యే సురేంద్ర బాబు ఆధ్వర్యంలో రంజాన్ మాసం లో ముస్లిం లకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసారు, ఈ ఇఫ్తార్ విందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే 2007 నాటి నుంచి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు, మహిళలకు చీరలు, రంజాన్ కానుక అందిస్తూ వస్తున్నాం మేము వ్యాపారం ప్రారంభించిన నాటి నుంచి మేము సంపాదించే దాంట్లో కొంత సేవలకు ఖర్చు చేస్తున్నాం పూర్తిగా వెనుకబడిన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం కోసం అహర్నిశలు పనిచేస్తాం ఆగిపోయిన ప్రతి పనులు ప్రారంభించి పూర్తి చేసి అభివృద్ధికి కేరాఫ్ అడ్డాగా మార్చి తీరుతాం అన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్లు బీటీపీ ప్రాజెక్ట్ ఒక్కటే కాదు పేరూరు ప్రాజెక్ట్, పోలవరం ఇలా అన్ని ఆపేశారు.మరి అప్పుడు ఇప్పుడు మీరే కాంట్రాక్టర్ అంటున్నారు.మరి కాంట్రాక్టర్ ప్రాజెక్ట్ కూడా అదే కాంట్రాక్టర్ ఉన్నారు మరి పనులు ఎందుకు ఆపేశారో చెప్పాలన్నారు.

## గుడిబండ, మడకశిరలో పేద విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ



**గుడిబండ,మార్చి11.అక్షర టైమ్స్:** శ్రీ సత్యసాయి జిల్లా భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య ఆశీస్సులతో ఖిద్మత్ ఎ ఖల్క్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గుడిబండ, మడకశిర ప్రాంతాల్లో మహాత్మా జ్యోతిబా పులే గురుకుల బాలిక పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు ఆర్. వరలక్ష్మి ఆధ్వర్యం వహించగా, ముఖ్య అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ రామప్ప చేతుల మీదుగా పదో తరగతి 80 మంది విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన రైటింగ్ ప్యాడ్లు, పెన్నులు ఉచితంగా అందజేయబడ్డాయి. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధి షామీర్ మాట్లాడుతూ, "ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులు పరీక్షలకు ఇబ్బంది పడకుండా అవసరమైన సామాగ్రిని ఉచితంగా అందజేస్తున్నాం" అని తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురుగేష్, జావిద్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జామియా మజీద్‌లో ఘనంగా ఇఫ్తార్ విందు





**నల్లచెరువు,మార్చి11.అక్షర టైమ్స్:** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని నల్లచెరువు మండల కేంద్రంలోని జామియా మజీద్‌లో బుధవారం ఇఫ్తార్ విందును ఘనంగా నిర్వహించారు. కదిరి సిమ్స్ ఆసుపత్రి ఎం.డి. బాదల్ నిసార్ యాసిన్ ఖాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మండలంలోని ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉపవాస దీక్షలో ఉన్న భక్తులు మగ్రిబ్ నమాజ్ అనంతరం ఉపవాసాన్ని విరమించి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. రంజాన్ మాసం ఆధ్యాత్మికతను ప్రతిబింబించేలా కార్యక్రమం భక్తి, భక్తిశ్రద్ధల నడుమ సాగింది. ముస్లింలతో పాటు ఇతర మతాలకు చెందిన పలువురు కూడా పాల్గొని సామరస్యానికి నిదర్శనంగా నిలిచారు. సమాజంలో సౌహార్ద వాతావరణం నెలకొల్పే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు నిర్వహిస్తున్న బాదల్ నిసార్ యాసిన్ ఖాన్‌ను మండల ముస్లిం పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ ఉపాధ్యాయులు నజీర్ అహమ్మద్, తాహిర్ వలి, ముబారక్, సుబహాన్, జామియా మజీద్ ముతవల్లి అలీ సాబ్, మండల ఖాజీ అమీర్ ఖాన్, ముస్లిం పెద్దలు లోటరీ మౌలాలి, ముస్తఫా, శుభహాన్, టీచర్ శుభహాన్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ ధరలతో పెంపుతో సామాన్యులపై పెనుబారం

- మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి







**ధర్మవరం,మార్చి11.అక్షర టైమ్స్:** గ్యాస్ ధరలతో పెంపుతో సామాన్యులపై పెరుగు తగదని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వారు గ్యాస్ ధరల పెంపునకు నిరసనగా సిలిండర్లను మోస్తూ వినూత్నంగా నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పెంచిన గ్యాస్ ధరలను ప్రభుత్వమే భరించాలని, గతంలో వైయస్సార్ మహిళపై భారం పడకుండా ఆదుకోవడం జరిగిందన్నారు. అధికారంలోకి వస్తే పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గిస్తామని నారా లోకేష్ హామీలు ఏమయ్యాయి అని వారు ప్రశ్నించారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్న ఎందుకు ధరలు తగ్గించలేకపోతున్నారని వారు మరోసారి ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం గృహ వినియోగదారులపై 14.2 కేజీల సిలిండర్ల పై 60 రూపాయలు పెరగడం జరిగిందన్నారు. అలాగే కమర్షియల్ సిలిండర్ పై 115 రూపాయలు పెంచడం దారుణం అన్నారు. ప్రస్తుతం యుద్ధం పరిస్థితుల్లో నేపథ్యంగా గ్యాస్ కొరత తీవ్రంగా ఉందని ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని వారు గుర్తు చేశారు. గృహ వినియోగదారులు మళ్లీ సిలిండర్ బుక్ చేయాలంటే 21 రోజులు వరకు బుకింగ్ లేకపోవడం దారుణం అని తెలిపారు. ప్రజల కష్టాలు చంద్రబాబుకు నిజంగా తెలిస్తే పెంచిన గ్యాస్ ధరలను ప్రజలపై వేయకుండా ప్రభుత్వమే భరించే విధంగా చర్యలు చేపట్టాలని వారు తెలిపారు. రానున్న రోజుల్లో చంద్రబాబు ప్రభుత్వం ప్రజా క్షేత్రములో తగిన మూల్యం చెల్లించుకొక తప్పదు అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు కోటిరెడ్డి బాల్రెడ్డి, నీలూరి ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్, మున్సిపల్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెందమూరి నారాయణరెడ్డి, కత్తి పెద్దన్న ,కౌన్సిలర్లు బోయ రమాదేవి, కత్తే ఆదిలక్ష్మి, సబేహా, పద్మజా, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈటె స్వామిదాసు జన్మదిన వేడుకలు

- కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం,మార్చి11.అక్షర టైమ్స్:** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామి దాసు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు తెలియజేశారు. ఇలాంటి పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వడ్డే నారాయణ, ఫిరోజ్, కార్పొరేటర్ బాలాంజనేయులు, పాస్టర్ కృపాదాసు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో ప్రతిభ చాటిన శ్రీ గణేష్ మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు



**ధర్మవరం,మార్చి11.అక్షర టైమ్స్:** ఇటీవల కొత్త చెరువులోని జడ్పీ గర్ల్స్ హైస్కూల్లో నేషనల్ సైన్స్ డే విజ్ఞాన వారోత్సవాల్లో పట్టణంలోని శ్రీ గణేష్ మున్సిపల్ ఉన్నత పాఠశాల సుందరయ్య నగర్ కు చెందిన విద్యార్థులు అన్ని కేటగిరీలలో మంచి ప్రతిభతో పాటు బహుమతులను కూడా పొందడం జరిగిందని హెడ్మాస్టర్ బిల్లే భాస్కరయ్య తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీలలో 8వ తరగతికి సంబంధించి డ్రాయింగ్ పోటీలలో ప్రథమ బహుమతిని కె తేజేశ్వర్, క్విజ్ పోటీలలో ప్రథమ బహుమతిని ఎస్ కార్తికేయ, వ్యాసరచన పోటీల్లో మూడవ బహుమతి పి నవ్జియా, ఎలోకేషియన్ పోటీల్లో రెండవ బహుమతి సి లాస్య, ఆరవ తరగతి కి సంబంధించి ఎలోకిషన్ ఫస్ట్ ప్రైజ్ లో, ఏడవ క్లాసుకు సంబంధించి ఎ లొకేషన్ రెండవ ప్రైజ్ బి హేమంత్ బహుమతులు పొందడం జరిగిందన్నారు. బహుమతులు పొందిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల హెడ్మాస్టర్ భాస్కరయ్యతో పాటు సైన్స్ ఉపాధ్యాయులు రామకృష్ణ, హనుమంతులు ,హరికృష్ణ ,రామ్మోహన్, రాము, నాగమణి తదితరులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎన్ ఎం ఎస్ పరీక్షలో 14 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు : హెడ్మాస్టర్ జ్యోతిలక్ష్మి



**ధర్మవరం,మార్చి11.అక్షర టైమ్స్:** ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 3 మూడవ తేదీ (2025) జరిగిన ఎన్ఎంఎంఎస్ పరీక్షలో పట్టణంలోని సంజయ్ నగర్ లో గల బిఎస్సార్ పురపాలక బాలికల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 14 మంది విద్యార్థులు ఈ పరీక్షల్లో ఎంపిక కావడం జరిగిందని హెడ్మాస్టర్ జ్యోతిలక్ష్మి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ విజయం సాధించిన విద్యార్థులందరికీ కూడా హెడ్మాస్టర్ తో పాటు ఉపాధ్యాయ బృందం అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ 14 మంది విద్యార్థులకు 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం వరకు ప్రతి సంవత్సరం ప్రభుత్వం ద్వారా స్కాలర్షిప్లు అందుతాయని తెలిపారు. అనంతరం పాఠశాల కమిటీ వారు కూడా కృతజ్ఞతలను తెలియజేశారు.